## అభివృద్ధి పనులకు శంకు స్థాపన పట్నం సునిత మహేందర్ రెడ్డి



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి జూన్ 25 :- ఎన్నికల కోడ్ ముగియడంతో రేపటి నుంచి రాజకీయ నాయకులు అభివృద్ధి బాట పట్టనున్నారు హ్యాట్రిక్ జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి బుధవారం సాయంత్రం 4 గంటలకు బషీరాబాద్ మండలం మర్పల్లిలో శివాలయం దగ్గర సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కావున ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు ,అధికారులు ఈ కార్యక్రమానికి హాజరుకాగలరు.

## రేపు బషీరాబాద్ మండలంలో సర్వసభ్య సమావేశం

జనవాహిని బషీరాబాద్ మండలం ప్రతినిధి జూన్ 25 :- బషీరాబాద్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం మధ్యాహ్నాం 03:00గంటలకుప్రారంభంఅవుతుందనిఅన్నారు.ఎంపీటీసీల ు,మాజీ సర్పంచులు,వివిధ శాఖల అధికారులు అందరూ హాజరుకావాలని అలాగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్,చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీసీనియర్నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం పార్టీ నాయకులు తెలిపారు.

## 26న పెన్షన్ అదాలత్

పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల సింగరేణి మాజీ ఉద్యోగులకు సంబంధించి కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ మరియు పెన్షన్ అదాలత్ ను సి.ఎం.పి.ఎఫ్. రీజినల్ కమీషనర్ వారి సమక్షంలో ఈనెల 26వ తేదీన ఉదయం 11 గంటలకు సెంటినరీ కాలనీలోని ఆర్.జి.3 ఏరియా జి.యం. కార్యాలయంలో నిర్వహిస్తామని ఆర్.జి.3 ఏరియా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ ఏరియాలలో పని చేస్తున్న ఉద్యోగులు మరియు పనిచేసి వివిధ కారణాలతో ఉద్యోగవిరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులు పి.ఎఫ్., పెన్షన్ సంబంధిత సమస్యలు ఉన్నవారు ఈ పెన్షన్ అదాలత్ కు హాజరై వారి సమస్యలను సి.ఎం.పి.ఎఫ్. రీజినల్ కమీషనర్ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించబడునని వారు తెలిపారు.




# వృత్తి నైపుణ్యత శిక్షణ పొందిన కార్మికులకు స్టైపెండ్ వెంటనే వారి ఖాతాలో జమ చేయాలి

## భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి.



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- వృత్తి నైపుణ్యత శిక్షణ పూర్తి చేసుకున్న కార్మికులకు వెంటనే వారికి రావాల్సిన స్టైపె%శీ%డ్ డబ్బులు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయాలని భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ నైపుణ్యత శిక్షణ న్యాక్ సంస్థ 2023 జూన్ నెలలో ఏర్పాటు చేశారు అందులో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లేబర్ కార్డు ఉన్న కార్మికులకు వృత్తి నైపుణ్యత శిక్షణ 15 రోజులు పూర్తి చేశారు. శిక్షణ పొందిన కార్మికులకు శిక్షణ కాలంలో ప్రతి కార్మికునికి 300 రూపాయల స్టై పె%శీ%డ్ ఇవ్వడం తోపాటు శిక్షణకు సంబంధించిన సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది. సంవత్సరం గడిచిన కానీ ఇప్పటివరకు శిక్షణ పొందిన కార్మికుల బ్యాంక్ అకౌంట్ లలో ఒక రూపాయి కూడా జమ కాలేదు సర్టిఫికెట్ కూడా జారీ చేయలేదు న్యాక్ అధికారులను అడుగుతే రేపు మాపు అంటూ కాలయాపన చేస్తూ నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారు. ఒక రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మరో రంగంలో శిక్షణ ఇస్తూ వారికి కావలసిన శిక్షణ కాలపరిమితి పూర్తి చేసుకొని చేతులు దులుపుకొని వెళ్లిపోవడం జరుగుతుంది. అలా శిక్షణ ఇచ్చిన అధికారిపై పై అధికారులు చర్యలు తీసుకోవాలని స్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన కార్మికులు భూమయ్య, తిరుమల్ ,రాజేశం, ప్రశాంత్, నిర్మల ,లక్ష్మి ప్రసన్న, రాజేశ్వరి, స్వరూప, లావణ్య, రాజమణి ,తిరుమల, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## భూసేకరణ,ఆర్అండ్ఆర్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆర్జీ-3 జి.ఎం



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- కలెక్టరేట్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ అంశాలపై సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ జనరల్ మేనేజర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు హాజరయ్యారు.ఈ సమావేశంలో ఏరియాలోని ఆర్.జి.ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్-2 విస్తరణకు సంబంధించి భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్రస్తుత పరిస్థితులను వివరించి వీలయినంత తొందరగా లాద్నాపూర్, తుర్కపల్లి గ్రామాల భూనిర్వసితులను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించాల్సిందిగా కోరారు.ఈ సమావేశంలో సీనియర్ ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల ఉత్తర్వుల అందజేత





పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్లీ ఇన్వాలిడేటెడ్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 23 కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను శుక్రవారం జి.ఎం కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో ఆర్జీ-3 జీ.ఎం ఎన్.సుధాకర రావు, ఏ.పి.ఏ జీ.ఎం కే.వెంకటేశ్వర్లు లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని, పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రరెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్.వెంకట రమణ,ఎస్.వో.టు.జి.ఎం. బి.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డి.వై.పి.ఎంలు గుర్రం శ్రీహరి,వి.సునీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.